That is the confidence we require in spirituality. Otherwise we will never work for Him. Next, and in all his work and environment which weaves the spiritual destiny, all His work, His work, Master’s work, God’s work and environment it has been cleaned, weaves the spiritual destiny of the persons with the Ultimate. What is the spiritual destiny? To be united, to be connected, not to be individuated, not to be separated. Feel the

connection at all levels, more so at the level of intellection, morality and spirituality. This is the message, a message which will carry us through, the entire aspect, all aspects of life. We have got to remember this. There cannot be any difference. Any difference that we have got is only our, our impurity. Better attend to sadhana and clean it first. There is no question of separation. He repeats here in another message. "There is no question of separation. We are all one". Don't try to separate. Divinity wanted us to be one. Don't separate. The efforts at separating us has failed. All religions have failed, which tried to separate us have failed. They have failed miserably. And the idea of continuing to separate amongst ourselves with so many sects, with so many differences, so many different types of places of worship, all these things are wrong. We are coming closer and closer. He never said "May we all come closer and closer". He said "We are coming". See the positive aspect of it. That is the type of will we are supposed to have. It is the special will. A will that never fails, as He has written in the book 'Towards Infinity'. The chapter on "special will", if we see He says, it never fails. And He says each one of us is capable of having our own special will also.

Let us have that confidence. We may not be in a position to achieve what He has achieved. But we will definitely achieve more than what we are achieving now. By developing that

confidence in Master and developing that confidence in the method we definitely reach. We are all coming closer and closer. This is the message for all. I thought on this auspicious occasion there cannot be anything better than this that I should talk, and I thank all for patiently hearing to what I say. I again appeal to all to be in the consciousness of our Master throughout the celebrations, thinking about Him, constantly remembering Him, continuously remembering Him, and then own up the conditions that have been given to us during the Satsangh.

Thank you.

# 7. సచ్చిదానందము

**- సమర్థ గురు లాలాజీ మహారాజ్**

చేతనాస్థితిలో సత్, చిత్ మరియు ఆనందము అను మూడు ఉన్నమాట వాస్తవమే. మరి అవి మూడు ఒక దానితోనొకటి ముడిపడి యున్న ఒక భావన కూడ అచ్చట కలదు. కారణమేమిటంటే: (1) ఈ మూడింటి కలయిక లేనటువంటి ఏ ప్రాణియూ లేదు. హృదయము, కేంద్రమున వున్నందువలన, ఉన్నత మరియు నిమ్న ప్రాంతముల ప్రభావములను గ్రహిస్తూ పనిచేస్తుంది, మరి అదే దాని లక్షణము. (2) శ్వాస వెలుపలికి రావటము, లోనికి వెళ్ళటము మరియు ఆగిపోవటము గమనించటమైనది. ఇవే రేచకము - ఊపిరిని వెలుపలికి పంపటము, పూరకము - ఊపిరిని లోనికి తీసుకోవటము మరియు కుంభకము - ఊపిరిని ఆపుజేయటము అన్న ఈ మూడు పనులు ప్రతిక్షణము అన్ని పరిస్థితులయందూ కొనసాగుతూనే ఉంటాయి. దీనికి కారణము ఆ మూడు శరీరములు పరస్పర సంబంధమున్నట్లు వేయయబడిన ముడియే. స్వప్నావస్థలో జాగ్రదావస్థ లేదనియు, అట్లే జాగ్రదావస్థలో గాఢనిద్రావస్థ లేదని అనుకొనరాదు. అట్లే గాఢ నిద్రావస్థలో జాగ్రత్ మరియు స్వప్నావస్థలు లేవని అనుకొనరాదు. అయితే ప్రతియొక్కరు

దీనిని తెలుసుకొన జాలరు. కేవలము ఆధ్యాత్మికముగ పురోగమించినవారే దీనిని తెలుసుకొనగలరు.

తరచు ఆలోచనావిధి మానసిక లక్షణముకాగా శాంతి మరియు సంతోషము ఆత్మ లక్షణములని తెలియనగును. ఇంకొక విధముగా ఈ మూడింటి ఫలితము ఈ మూడింటిలోనూ కనబడును. అందులకే కర్మ, జ్ఞానము మరియు ఆనందము అన్ని రంగములలోను ఒకదానితో నొకటి పెనవేసుకుని వుంటాయి. వాటి వైచిత్యము మరియు ఉధృతముల దృష్ట్యా అవి భిన్నముగానూ మరియు వేరువేరుగాను కనబడవచ్చును.

స్థూల శరీర లక్షణమేనగా అందులో జడత్వముతోకూడిన చర్యకలదు. సూక్ష్మ శరీర లక్షణమేనగా కర్మ, అజ్ఞానము మరియు జ్ఞానము, మరి ఉన్నత స్థితులలో జ్ఞానము. కారణ శరీర లక్షణమేనగా నెమ్మది, స్థిరత్వము మరియు శాంతి. నెమ్మది మరియు శాంతి ఏవోకావు. అవి ఆనందమే. మనస్సు ఆ దశలో కుదురు పడిన యెడల అది ఆ రూపమునే పొందుతుంది, మరి ప్రశాంతంగానూ సంతోషంగానూ వుంటుంది. మనస్సు ఈ విధంగా కుదురు పడటమే ఉపాసనయని పిలువబడుచున్నది. హృదయము ఆత్మతో కూడా కలసి పనిచేస్తుంది. ఏదైతే సాధించిన దానిని సాధించనట్లు అనుకొనునో మరియు దానిని పొందుటకై కలతపడునో అది అభ్యాసము మరియు కర్మలచేత

ప్రవేశించవలసి వుంటుంది. ఎవడైతే ఒక దానిని ఇదివరకే పొందినట్లు అనుకొనునో దానిని పొందుటలోని ఆవశ్యకతని గురించి భావించడు. ఒక ఉదాహరణము: మణికట్టు వద్దనున్న బంగారు కడియములు పైకి జారిపోవుట, మరి వాటిని ధరించిన వ్యక్తి అవి దొంగిలింపబడినవేమో అన్న భ్రాంతిని కలిగి యుండుట. అటువంటి ఒక అన్వేషణయే కర్మ మరియు అభ్యాసములని పిలువబడుతుంది, అవి భ్రమకు లోనైన మనస్సునకు ఎంతేని అవసరము. దగ్గరగా కూర్చొన్నదేదో మరి ఒక నిర్దుష్టమైన ఆసనములో కూర్చొన్నదేదో అదే మనస్సు అన్నమాట. మనస్సు ఏ వస్తువుపై స్థిరపడునో ఆ వస్తువు యొక్క ఆకృతిని అది త్వరితముగా గ్రహించును. స్థూల సూక్ష్మ శరీరములే కాక మనస్సు, చేతులు, కాళ్ళు, ముక్కు, చెవులు - ఇవన్నియు ఆ మనస్సునకు నివాస స్థానములే. అది వీటిపై స్థిరపడి ఉపాసనను కొనసాగిస్తుంది. ఆ మనస్సే తన చిత్తవృత్తులలో బాహ్య పదార్థములపై మరియు బాహ్య దృశ్యములపై కూర్చొని మూడు రకముల సంతోషాన్ని అనుభవిస్తుంది. ఉదాహరణమునకు కళ్లముందు ఒక మేజా వున్నది. మనస్సు యొక్క ప్రవాహము కళ్ళగుండా ప్రవహించి ఆ మేజాను, ఏవిధంగా కాలువలోని నీరు భూమట్టములోనిండి దాని ఆకృతిని దాలుస్తుందో ఆ విధంగా, ఆవరించును.

కర్మము, జ్ఞానము మరియు ఆనందము అనునవి సంతోషమునకు గల మూడు రూపములు. కళ్ళ వెంబడి వెలువడు ప్రవాహము ఒక వస్తువుని చూడటమే గాక దానివెంట ఎడతెరపి లేకుండా ప్రవహించుతూ వుంటుంది. ఇదియే కర్మము అనబడును. కన్ను తన చర్యయగు వృత్తిద్వారా ఆ వస్తువును చుట్టుముట్టి, దాని ఆకృతిని ధరించి ఆ వస్తువునకు సంబంధించిన జ్ఞానమును పరిగ్రహిస్తుంది. ఇదియే జ్ఞానము. అదే కన్ను బాహ్య దృశ్యములపై స్థిరపడి వాటిని అనుభవిస్తుంది. ఇదియే ఆనందము. ఆ విధముగా సచ్చిదానందము యొక్క గుణగణములైన కర్మము, జ్ఞానము మరియు ఆనందము అనునవి ఏదోవొక రూపములో పరస్పరము కలసి వున్నట్లు కనిపిస్తాయి. అవి ఆచార వ్యవహారములందు, ఆలోచనలయందు మరియు ఆధ్యాత్మికమునందు సారూప్యమును కలిగి వుంటాయి, అవి ఎంత సారూప్యతను కలిగి వుంటాయంటే యీ త్రిగుణాత్మక సిద్ధాంతమే స్త్రీ పురుషుల కలయికలో భాసిల్లుచున్నది.

కర్మము నాచరించుటలో వొక ప్రాథమిక మరియు అవివేకమైన చలనము కలదు. మనస్సు దానిపై ఎక్కువ కాలము నిలువ జాలదు. జ్ఞానోపాసన యంటే ఆలోచన యొక్క ఊర్ధ్వ నిమ్న చలనమన్నమాట. ఇచ్చట కూడ, మనస్సు ఎక్కువ సేపు స్థిరపడజాలదు. ఇది మధ్యస్థితి.

అయితే అది చివరి దశలో దృఢముగా స్థిరపడుతుంది, అందులకే అచ్చట అందులో ఆనందమున్నది. ఈ కారణంగా యీ ఆనందపు స్థితికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వబడుచున్నది.

ఇతరుల మాటలు వినడమే కర్మము. ఆ మాటలనుగురించి ఆలోచిస్తూ అభ్యంతరములను మరియు సందేహములను వెలిబుచ్చడమే జ్ఞానము. మనస్సు ఆ సత్‌తత్వముపై స్థిరపడినపుడు లేదా ఆ మాటల సారాంశముపై నిలకడ చెందియున్నప్పుడు అదియే ఉపాసనవుతుంది, మరి అది ఆనందాన్ని ప్రసాదిస్తుంది. వీటినే శ్రవణము లేక ఆలకించటము, మననము లేక తీవ్ర ఆలోచన మరియు నిధిధ్యాసనము లేక గాఢ ధ్యానము అని వేదాంగములలో పిలువబడుచున్నవి. నిఘంటువు ప్రకారము నిధిధ్యాసనమనగా "ధ్యానములో కూర్చొనుట' యని అర్థము, (ని- ముందర, మొదట; ధి- ధ్యానించు; ఆసనము- కూర్చొనుట).

జ్ఞానము నిస్సందేహముగా జ్యోతియే, అయితే అది తనకై ఒక లక్ష్యము కాదు, కాని లక్ష్యమును సాధించుటకై ఉపయోగపడు సాధనము మాత్రమే. మనము కేవలము దీపమును వెలిగించుట కొరకై రాత్రులందు దీపమును వెలిగించుట లేదు, కాని దాని వెలుగుతో ఏదో ఒక పని చేయుట కొరకు వెలిగిస్తాము, అదే మన లక్ష్యము. కావున మన

జ్ఞానమునకు సైతము ఏదోవొక లక్ష్యము కలదు, అయితే దానికదియే లక్ష్యము కాజాలదు.

"సచ్చిదానందము' అను పదజాలములో మూడే పదములు వున్నాయి - సత్ - చిత్ మరియు ఆనందము. సత్ అనగా కర్మ, చిత్ జ్ఞానముగా నుండగా ఆనందమేమో ఆ అంతిమ స్థితియై యున్నది. ఉపాసనను ఆనందముగ పరిగణింపని యెడల సచ్చిదానందము అను శబ్దజాలములో మరియొక పదమును చేర్చవలసివుంటుంది, అప్పుడుగాని అంతిమ లక్ష్యము లేక గమ్యము స్పష్టముకాజాలదు. అటుల చేసినపుడు, ప్రాచిన శబ్దజాలమైనటువంటి సచ్చిదానందము తప్పు ఐనదిగను మరియు నిరుపయోగమైనదిగాను నిరూపించబడుతుంది, మరి నాలుగవ పదమునకై వొక లక్ష్యమును గురించి యోచించవలసి వుంటుంది. ఆ విధముగా అది తర్కశాస్త్రము దృష్ట్యా అనావస్థ అను తప్పిదమునకు దారి తీయును. అటువంటప్పుడు ఆ వాస్తవతత్వమును చేరుట దుర్లభమగును. కావున, ఉపాసన లేక సత్సంగము ఒక కలయిక. ఈ కలయికయే లక్ష్యము, మరి యీ ఆనందము లేక సంతోషము అనునది ఒక మైకపు స్థితి కాదు! అది ఆనందము లేక సంతోషము లేక మత్తు అనియే చెప్పవచ్చును! ఇప్పుడు వేదాంతమునకు గల అర్థమేమిటని తెలిసికొనుట ఎంతేని అవసరము.

వేదము (జ్ఞానము) యొక్క అంతము, సంతోషము మరియు ఆనందము. సంపూర్ణముగా దుఃఖమును అంతమొందించుట మరియు అత్యున్నతమైన ఆనందమును పొందుటయే మానవ జీవనమునకు లక్ష్యమని శాస్త్రములు ఉద్ఘోషిస్తున్నాయి. దీనిని బట్టి, వేదము లేక జ్ఞానము తనకు తానే ఒక లక్ష్యము కాదని నిరూపించబడినది, దాని లక్ష్యము సంతోషము మరియు ఆనందము.

కర్మలో కూడా, సంతోషము కలదు. సంతోషములో సైతము భేదము కలదు. ఒక రకమైన ఆనందము వేరొకరకమైనటువంటి ఆనందమునుండి భిన్నముగా నుండును. ఈ సూక్ష్మ భేదమును మదిలోనుంచుకొని ఆ పదము "మహా సంతోషము' లేక "అత్యున్నత ఆనందము'ను ఉపయోగించడమైనది. నేను దేనినైతే ఉపాసన అని చెప్పుకు వస్తున్నానో ఆ "అత్యున్నత ఆనందమే' కలయిక, కౌగిలి, లేక సత్సంగము అని తెలియనగును. ఈ శబ్దమును నిస్సందేహముగా కలయికను సూచించుటకై వాడవచ్చును. ఐతే ఉపాసనకు రెండవ మరియు సాంకేతిక అర్థమేమిటనగా పూజ, మరియు ధ్యానము లేక నిగూఢ ఆలోచనయని చాలాకాలముగ తెలియబడుచున్నది. కావున, "కలయిక' అన్న పదమునకు మారుగా, ఉపాసన అన్న పదమును వాడిన చాలునని అనుకొనబడినది.

ఈ ఆనందము, లేక అత్యున్నత ఆనందము, ఉపాసనయని తెలియనగును, కాని దాని వాస్తవత్వము లేక నిజమైన ఉద్దేశము సాధించబడవలయును. ఈ కారణము వలననే ఉపాసన జ్ఞానముకంటె శ్రేష్ఠమైనదని పరిగణింపబడుతున్నది.

ఇప్పటివరకు ఆ ఆత్మ సర్వాధారముగా కనిపించినది; ఐతే ఇప్పుడు వ్యక్తిగత మనస్సు లేక ఆ దేహము యొక్క హృదయము సర్వాధారమని నిరూపించబడినది. దానికి రెండు లక్షణములు గలవు; ఆత్ - కదలిక కలిగి వుండటము, మరియు మన్ - ఆలోచనమ లేక నిగూఢముగా ఆలోచించుట. ఈ లక్షణముల వలననే మనస్సు ఉనికిని కలిగి యున్నది. ఆకర్షణ, జుగుప్స, కోరిక, సంతోషము, జ్ఞానము మరియు ప్రయత్నము దాని విచిత్ర గుణములు. బ్రహ్మన్ అనగా బృహ - వృద్ధినొందు, విస్తరించు, మరి మన్ - ఆలోచించు లేక నిగూఢముగా ఆలోచించు అని అర్థము. కావున అది విశ్వమనస్సుగా నున్నది. దానికి సైతము దేహము (వ్యక్తిత్వము) వున్నది. అయితే అది కేవలము ఒక తెర మాత్రమే. ఈ శరీరమును దేహము అని సంస్కృతమున అందురు, అది "ధిః' అను మాటనుండి గైకొనబడినది. ధిః అనగా "కలిసివుండు' (ఒకచోట సమీకరింపబడి వుండు) అని అర్థము. స్థూల, సూక్ష్మ మరియు కారణ మనెడి మూడు శరీరములు ఈ కోవకు చెందినవే. ప్రదర్శితమగు

అణువుల సమ్మేళనము లేక కలయికయే ఈ స్థూల శరీరము. బాహ్యాంతరముల నడుమ నున్నటువంటి అణువుల సముదాయమే సూక్ష్మమనస్సు, మరి అది హృదయము లేక మనస్సు అని పిలువబడుచున్నది. అదే విధముగా ఆ కారణ దేహము (అంతరికమైనది లేక అప్రకటితమైనది) కారణ అణువుల సముదాయమని చెప్పవచ్చును. దానిని ఆత్మ అందురు. ఆ వాస్తవతత్వమునకు లేక సారాంశమునకు గల మరియొక పేరే ఆత్మ అనునది. మానవుల ఊహ యీ మూడింటికే పరిమితమైనందున, మరియు వారు వాటిని ఉన్నవి ఉన్నట్లుగా అర్థము చేసుకోజాల నందున, మరియు వారి భ్రాంతి చెరపివేయబడజాలనిది కనుక, యీ పదములన్నింటికి పదే పదే వివరణము ఇవ్వటము జరుగుచున్నది. ఋషులు నేతి, నేతి అని అంటారు - అంటే ""ఇదికాదు, ఇదికాదు'' అని అర్థము. ఇది శూన్యత్వమునకు అనువాదము -- నాస్తి. దీని తరువాత చెప్పబడునదంతయూ కేవలము సూచన మాత్రమే. కాని చాల తక్కువ మంది సూచనను అర్థము చేసుకోగలరు. ప్రజలు ఆశించునది, లేక మనస్సు అన్వేషించునది, భగవంతుడు (ఈశ్వరుడు) కాదు, బ్రహ్మన్ కాదు, పరబ్రహ్మన్ (పరబ్రహ్మ) కాదు. "నేతి, నేతి, నేతి - ఇదికాదు! ఇదికాదు! ఇదికాదు!' దేనినైతే మనస్సు మరియు బుద్ధి సైతము తెలుపజాలదో దానిని గురించి నాలుక ఎలా పలుకగలదు? ఇది సాధువుల నాలుగవ స్థితి మరి దానికి తురీయము అని పేరు పెట్టబడినది.

సాధారణముగా ప్రజలకు కారణ శరీరము గురించిగాని, ఉపాసన లేక ఉపాసన భేదములోని సూక్ష్మముల గురించిగాని, మరియు సంతోషము వెనుక నున్న రహస్యమును గురించిగాని తెలియదు. కావున కేవలము ఈ విషయమునకై ప్రశ్న పరంపరలను వేయుచునే వుండవలయును.

కళ్లు అన్నింటిని చూస్తాయి, కాని తనని చూడలేవు. ముక్కు అన్నింటిని ఆఘ్రాణిస్తుంది అయితే తనని వాసన చూడజాలదు. చెవులు అన్నీ వింటాయి, అయినప్పటికిని తనని వినజాలదు. నీవు అన్నింటినీ చూచెదవు కాని నిన్ను నీవు చూడజాలవు. ఇదియే అజ్ఞానము. ఈ అజ్ఞానమును పైదొలగించుటకై నీవు యిదివరకే వాడుతున్న కృత్రిమ దర్పణమును వుపయోగించాలి. సహాయము ఇదివరకే ప్రారంభించబడినది. మరి క్రమముగా నీ బింబమును అద్దములో నీవు చూచినప్పుడు, నీవు సంతృప్తిని చెంది మౌనమును పాటించెదవు. అప్పుడు ప్రశ్నావళి తనంతట తానే ఆగిపోతుంది.

విరుద్ధ మార్గమును అనుసరించనిదే ఎవ్వరూ దానిని అనుభూతి చెందజాలరు. అది కేవలము సర్వాధారము; కావున నీవు, నేను ప్రదర్శిత రూపములో గోచరించినప్పుడు, మనమందరము దేహ చింతనగలిగినవారమే. అందులకే ఆత్మ, బ్రహ్మన్ మొదలగునవన్నీ దేహము కలిగియున్నట్లు వివరించబడినాయి. ఇవన్నీ, నిజానికి,

దేహములే - అవి స్థూలమైనవి కావచ్చును లేక సూక్ష్మమైనవి లేదా కారణమైనవి కావచ్చును. ఇవన్నీ వేర్వేరుగా దేహము యొక్క పేర్లు లేక నిర్వచనమని చెప్పవచ్చును. నామము మరియు రూపమై తామే దేహములుగా నున్నవి. నిరాకారము, నిర్గుణము మరియు గుణోపేతమైనవిగా నున్నవి కూడా దేహములే. నేతి, నేతి, నేతి!

అనువాదకుడు: శ్రీ బి.వి.రమణ

# 8. విశ్వ ప్రేమ

**- పూజ్య బాబూజీ మహారాజ్**

(1976 జనవరిలో షాజహాన్ పూర్‌లోని ఆశ్రమ భవన ప్రారంభ సమయములో ఇచ్చిన సందేశం)

సంఘటనలు వస్తుంటాయి, పోతుంటాయి, కాని మనం మాత్రం మార్పు లేకుండా అట్లే వుంటాము. మనలను మనము నిశితంగా పరిశోధన చేసుకుంటే అందులో మార్పులేని స్థితి ఉందని గమనిస్తాము. అయితే, మనకు ఇష్టమున్నా లేకపోయినా, మార్పు చెందేదానితో కూడ మనకు సంబంధం ఉంది. ఇవిరెండూ కూడా మనకు బంధనములే. ప్రశాంత జీవితం గడపాలనుకుంటే మనం వీటన్నింటికి అతీతంగా ఎదగవలసి వుంది. మన సంస్థలోని పద్ధతిని శ్రద్ధతో సాధనచేస్తే, ఈ ఫలితాలను అది తప్పక అందిస్తుంది.

తాము ఆలోచనలు, ఉద్రేకాల రొంపిలోనుండి బయటపడడానికి అతి కష్టముతో ప్రయత్నిస్తున్నామని అనేకమంది సహచరులు నాకు వ్రాస్తూ వుంటారు. అది అభ్యాసి విధి అనడంలో సందేహం లేదు. ఆ స్థితికి అతడు యెదిగినప్పుడు, దానికి తగినవిధంగా పని మొదలవుతుంది.

నేత పనివాని వివేకంతో వస్త్రము తయారవుతుంది. అతని చేతులు పనిచేస్తూవుంటాయి, కాని అతడు తన చేతి కదలికల ద్వారా తన వివేకాన్ని ప్రదర్శిస్తాడు. తెలివికి దాని కేంద్రముంటుంది. అయితే అది చేతులద్వారా కూడ పనిచేస్తుంది. అదేవిధంగా బాగు పడాలనే భావన వుందంటే, అది ప్రగతికి ఖచ్చితమైన సూచన.

ప్రతి పుష్పము తనకు తగిన ప్రమాణంలో తాను పెరిగి వికసించడానికి తగినట్లుగా పరమాత్మ ఈ విశ్వాన్ని సృష్టించాడు. కానీ కాలవైపరీత్యములు ఆ పరమాత్మ ప్రయోజకత్వమును మరచిపోయేటట్లు చేసినవి. అందువల్ల కొందరు జీవితాన్ని భోగాల అనుభవానికే అనుకుంటే, మరి కొందరు జీవితం విసుగ్గా వుందనుకొంటారు. మరయితే జీవితమంటే ఏమిటి? అనేది ప్రశ్న. అది మనము జీవించి వున్నంత కాలం శాశ్వతంగా వుండవలసిన ఉనికి స్థితి. ఈ స్థితి పరతత్వంతో పరిపూర్ణంగా సంబంధం కలిగివుండి, అడుగడుగునా ఆ పరతత్వపు సువాసనను ఆఘ్రాణిస్తూ వుండాలి.

పిల్లలు ఒకసారి తల్లితో, మరొకసారి తండ్రితో, ఎక్కువ అనురాగంతో ప్రవర్తిస్తారు. అది వారి నైజము. దీనికంతా మూలమైన ప్రేమ అక్కడ వున్నది కాబట్టి ఆ అనుబంధం కూడా వుంది.

జల పక్షి, బాతులవలె మనం జీవించాలి. అవి నీటినుండి బయట పడగానే వాటి రెక్కలకు తడి అంటదు. అదేవిధంగా మనం కూడా మన తల్లిదండ్రులను, కుటుంబంలోని యితరులను వ్యామోహము లేని విధంగా ప్రేమించాలి. ఆధ్యాత్మికముగా మన భావములను ఈవిధముగనే వ్యక్తము చేయవచ్చును.

అంత గాఢమైన మాతృప్రేమ ఆ వ్యక్తి తన యాత్రలో ఒక అడుగు ముందుకు వేసినాడనే విషయాన్ని మొదటిసారిగా వ్యక్తం చేస్తుంది. ప్రేమాధిక్యతకు అది గుర్తు. అన్నివైపులకు చలించే మూలంనుండి అతడిప్పుడు ప్రేమను గురించి నేర్చుకొనడం ప్రారంభమయింది. ఇప్పుడు మనస్సులో అడ్డుతెరలు తొలగించుకొంటే అతడు అందరికీ ప్రేమను సమానముగా పంచి ఆ అనుభూతిని పొందుతాడు, అప్పుడదే విశ్వప్రేమ అవుతుంది. అట్టిపరిస్థితుల్లో తండ్రి, తల్లి, భార్య, భర్త మొదలైన వారందరికీ సమాన భాగం లభిస్తుంది. ప్రేమ చెడ్డది కాదు. దాని సక్రమ వినియోగము మనకు తెలియదు. మన సాధనా విధానము దానినే మనకు కాలక్రమేణా నేర్పుతుంది.

ప్రతి జీవి ఆనందంగా, ప్రశాంతంగా వుండాలనేదే ప్రకృతిలో దాగియున్న సూత్రము. మనము దానికి వ్యతిరేకంగా జీవిస్తే, ఆ పరతత్వపు ఆజ్ఞను కాదన్నట్లే. మనంతా కుటుంబీకులమే. అయితే ఇతరులపట్ల మన

ప్రవర్తనలో సమత కలిగియుండాలి. అంతేగాక డబ్బు ప్రతిచోట మనకు అవసరమే. మన పోషణకు, హాయిగా జీవించడానికి దానిని సంపాదించడం మన విధి. అయితే డబ్బును దానికొరకు మాత్రమే ప్రేమించడం ఒక జబ్బు, నీచమైన కోరిక అని "డన్స్' అన్నాడు.

జీవితావసరాలు చాలా తక్కువగా వుండాలి. ""నిరాడంబరంగా జీవించు, ఉన్నతంగా అలోచించు,'' అనేది ఒక ఆంగ్ల సూక్తి. బంధము లలో యున్నను అనాసక్తితో యుండటమే మనకు కావలసినది. అన్ని పరిస్థితులలోను ఆనందముగా వుండేవాడే అత్యంత సుఖజీవి.

నేను అందరి సేవకోసమే ఉన్నాను. అందరూ తమతమ కష్టాలను అధిగమించి, ఆధ్యాత్మికతకై జీవించవలసిన విధంగా సుఖమయ జీవితాన్ని గడపాలని అర్థిస్తున్నాను. నేను భారతదేశానికి మాత్రమే పరిమితము కాను, మొత్తం విశ్వానికి చెందిన వాడిని. కాబట్టి అనంతత్వ ప్రేమలో దాగియున్న ఆ ఆనందాన్ని (అందాన్ని) అందరూ రుచి చూడాలనేదే నా ఆకాంక్ష.

* * *

# 9. చైతన్యాన్వేషణ

- శ్రీ కే.సి.నారాయణ

1. మన ప్రియతమ గురుదేవులు షాజహాన్ పూర్ వాస్తవ్యులైన పూజ్య శ్రీరామచంద్రజీ మహారాజ్ జన్మదినోత్సవములో మనమందరము పాల్గొని మన సాధనా విధానమును గూర్చి అర్థము చేసుకొనిన భావములను పంచుకొనుచున్నాము.

2. మానవ శరీరములోని వివిధమైన ఆధ్యాత్మిక కేంద్రములు, ఉపకేంద్రములను గుర్తించిన నేతి నేతి (Towards Infinity)అను గ్రంధము వారి ఆధ్యాత్మిక రచనలలో ముఖ్యమైనది. ఆధ్యాత్మిక యాత్రలో సాధకుడు పయనించు 13 ఆధ్యాత్మిక కేంద్రములను ఈ పుస్తకములో వివరించిరి. శ్రీ రామచంద్ర రాజయోగ ప్రభావము (Efficacy of Sriramchandra's Rajayoga) అను పుస్తకములో హృదయప్రాంతము, మనోప్రాంతము, కేంద్ర ప్రాంతముల గురించి ఉదహరించిరి. శ్రీ రామచంద్ర చైతన్య స్రవంతి వీటికిగల పరస్పర సంబంధమును తెలియజేయుటకు

ప్రయత్నించినది. వీటిని గురించి ప్రస్తావించేముందు అటువంటి అధ్యయనము యొక్క అవసరమును గుర్తించవలెను.

3. ఆధ్యాత్మిక అన్వేషణ అవసరమును అనేకమంది గ్రహించినప్పటికి ప్రస్తుత కాలములో భౌతిక వాదమునకు దిగజారుట ప్రస్ఫుటముగా గోచరించుచున్నది. భౌతిక వాదమునకు దిగజారుట యనగా సర్వసామాన్యముగా మానవుడు తనను తాను తన భౌతిక శరీరముగనే పరిగణించుట, ఆలోచన మెదడునుండి వచ్చునని, మానసిక ఉద్రేకములను ఔషధములతో సమాధానపరచవచ్చునని, మానసిక లక్షణములు జన్యుపరముగా నిర్ధారించవచ్చునని మొదలైనవి. ఈ కోణమునుండి చూసిన జన్యుపరమైన విజయాలు తీవ్రమైన భౌతిక దిగజారుతనమునకు దారితీసి ఆధ్యాత్మిక ఆకాంక్ష కూడా జన్యుపరముగా నిర్ధారించవచ్చునని, త్వరలో సమాధికి సంబంధించిన జన్యువు కూడా కనుగొనబడినదని మనము వార్తాపత్రికలలో చదువవచ్చును.

4. చైతన్యము ఈ భౌతికశరీరమునకే పరిమితము కాక స్వతంత్రముగా కూడా మనగలదను ఉద్దేశ్యము తరచుగా వివాదాస్పదమగుచున్నది. మతమునకు గల స్వేచ్ఛతో దీనిని భరించవచ్చును కానీ విజ్ఞానశాస్త్రముయొక్క అన్ని శాఖలు వ్యతిరేకగమనములో

పయనించుచూ మన ఆత్మను విశదీకరించుచున్నవి. వాస్తవమునకు కొంతమంది భౌతిక శాస్త్రవేత్తలు భౌతిక శాస్త్రమును ఆధ్యాత్మికముగా వ్యక్తపరచి పుస్తకములు ముద్రించినారు. అవి విరివిగా అమ్ముడుపోయినవి. వాస్తవమేమనగా శాస్త్రీయ పరిశోధనలోను, పారిశ్రామిక మరియు ఆర్థిక అభివృద్ధిలోను ఖచ్చితమైన శాస్త్రీయ ఆధారాలపై ఆధారపడి అధికారులు తమ నిర్ణయములను తీసుకొనెదరు. జన్యుశాస్త్రము (Genetic Engineering), కృత్రిమ వాస్తవికత (Virtual Reality), సూక్ష్మ సాంకేతిక పరిజ్ఞానము (Nano Technology), కృత్రిమ మేధస్సుల ఆవిష్కరణతో మానవజాతి ముఖ్యమైన పరిణామము చెందు దశలో నున్నది. అది చాలా వేగముగా జరుగుచున్నది మరియు ఇది భౌతికమైన దృక్పధములో నిర్దేశించిన, అది సమూలమైన నాశనమునకు దారితీయును. జన్యుపరమైన మార్పులు టీకాలు వేయునంత సులువుగా పెద్దఎత్తులో జరుగును.

5. ఆధ్యాత్మిక పరిధిలలోనికి ప్రవేశమునకు జన్యుపరమైన వైద్యమువలన విఘాతము కలుగునా అని పరిశోధన చేసిన ప్రసిద్ధ శాస్త్రవేత్త యింతవరకూ ఎవరూ లేరు. వింతగా తోచినప్పటికీ మనము ఆధ్యాత్మికత అనే క్రిమివలన ప్రభావితము కాకుండా వుండుటకు ఒక టీకాను

కనుగొనుపనిలో ఎవరైనా నిమగ్నమై వున్నారేమో అని నాకు అనిపిస్తుంది. ప్రకృతిలో కలిసిపొమ్మని లేదా సాంకేతిక పరిజ్ఞానమును విడిచిపెట్టమని మనము వాదించుట లేదు. ఆధ్యాత్మికత మరియు శాస్త్రము రెండూ సంపూర్ణముగా కలిసిపోవాలని, చైతన్యము సూక్ష్మ శరీరములను విస్మరించుటకు బదులుగా వాటిని పరిశోధించు శాస్త్రము మనకు కావలెను. ఔషధములయొక్క మరియు సాంకేతికత యొక్క శక్తి మరియు వాటి ఆధ్యాత్మికపరమైన ఫలితములను పరీక్షించి యింతవరకూ పొందుపరచక పోవుటవలన ఏదైనా జరగవచ్చును.

6. విఘాతము కలుగు సందర్భము లేకపోయినా, ప్రస్తుత కాలములో మితిమీరుచున్న భౌతిక వాదముయొక్క బలమైన తాకిడికి సరితూగునది రాకున్న జడప్రపంచమునకు దారితీసి, శుద్ధమైన ఆధ్యాత్మికత అడుగంటిపోవును. ఎలుకలపై పనిచేయుదానినే నిర్ధారించి, గణాంకములు చేసి, శాస్త్రీయముగా భావించు రోజులివి. ఈ విధమైన పైఖరి మిడిమిడి ఆధ్యాత్మిక అనుభూతులనే కాని దాని సారమును పట్టుకొనలేదు.

7. భౌగోళిక ఆలోచనా విధానము మరియు అనుభూతులు (Global Thinking and Feeling) మానవచైతన్యస్థితుల ద్వారానే అర్థము

చేసుకొనవలెను. దీనికి శాస్త్రీయమైన అధ్యయనము కావలెను. శ్రీరామచంద్ర చైతన్యములో చైతన్య స్థితులయొక్క వివిధ దశలను అన్వేషించు ప్రయత్నము జరిగినది. శ్రీ రామచంద్ర రాజయోగ సాధనలోని సాధకుల ధ్యానముయొక్క దినచర్య (Diary) ప్రతులు, ఇతర నివేదికలు మరియు 150 మంది సాధకులతో జరిగిన సంభాషణలను ఆధారము చేసుకొని, ఆధ్యాత్మిక అవగాహన పరిధులను మీముందుంచుటకు నేను ప్రయత్నించితిని. ఆధ్యాత్మిక జీవులు, భౌతిక శరీరస్థితులు, సూక్ష్మ శరీరములు, చైతన్యస్థితులను అధిగమించిన వాస్తవికతలకు సంబంధించిన అవ్యవస్థీకృతమైన (unstructure) అధ్యయనమైనను, సాధకులకు ఉపయుక్తమైన సమాచారమును అందించినది.

8. ఇంకనూ శ్రీ రామచంద్ర చైతన్య స్రవంతి యొక్క ఆవిర్భావమునుండి, తమపై తాము ఏవిధమైన సాధనా చేయని ప్రారంభదశలోని వారిని సమూహముగా తీసుకొని ధ్యానముద్వారా ప్రాణాహుతి సహకారముతో చైతన్యముయొక్క వివిధ దశలను ఒక్కొక్క మెట్టుద్వారా వారికి అనుభూతి కలుగజేయడమైనది. ఈ అధ్యయనము ఒకేసాధకుడు తన స్వానుభవమును పంచుకొనుటద్వారా కాకుండా ధ్యానమును ఆధారముచేసుకొని అనేకమంది సాధకుల సామూహికమైన జ్ఞానమును,

ప్రశిక్షకునినుండి తీసుకొనిన వ్యక్తిగత సిట్టింగులు, సత్సంగములు మరియు గురువుగారి జన్మదినోత్సవములోని సత్సంగముల అనుభూతులను ఆధారము చేసుకొని ఈ అధ్యయనము చేయబడినదని దయచేసి గమనించవలెను.

9. చైతన్యముయొక్క వివిధ స్థితులలోని ముఖ్యమైన సూత్రములను అందించుటకు చేసిన ప్రయత్నమే ఈ అధ్యయనము. ఏ వ్యక్తియొక్క చైతన్యమైనను ఐదు కోశములలో ఎదోఒక దానికి సంబంధించి యుండును. ఎంత సరిపడని పోలికైనను, బాహ్యముగానున్న నిశీధిలో అనేక వస్తువులు తిరుగాడువిధముగా మన అంతరంగములోని నిశీధిలో చైతన్యము తిరుగాడుచుండును. క్రమము తప్పకుండా పలుమారులు ప్రాణాహుతిని పొందుట మనము ఒక పట్టణముయొక్క పరిధిని యేవిధముగా గుర్తించినాము అను పద్ధతికి పోల్చవచ్చును. ఇతరులనుండి తెలుసుకొను సమాచారము వలన మొట్టమొదలుగా కొన్ని ప్రదేశముల గూర్చి మరియు ఒక ప్రదేశమునుండి మరియొక ప్రదేశమునకు పోవు దారిని తెలుసుకొనెదము. మనము ప్రయాణము మొదలిడి అనేక పర్యాయములు తిరిగిన తరువాత మనము తెలుసుకొన్న సమాచారము అమూల్యమై మనలో ఒదిగిపోవును.

కొంతకాలము తరువాత  గ్రహణశక్తి పెరిగి ఆ ప్రదేశము పూర్తిగా అవగాహనలోనికి వచ్చును. అటుపిదప ఆ వీధిగుండా వెళ్ళునప్పుడు ఆ ప్రదేశములో వెలసిన కొత్త దుకాణములు లేదా పునరుద్దరించిన వాటిని సులువుగా గుర్తు పట్టగలము.

10. అదేవిధముగా చైతన్యమును విభాగము చేయుట అనగా పద్ధతి ప్రకారము మన చైతన్యము యొక్క వివిధ స్థాయిలు మరియు స్థితులను పరిశోధించి నిర్ధారించుట. ఇవి మొట్టమొదటిలో మారిన స్థితులుగా కనిపించవచ్చును. కానీ ప్రాణాహుతి సహిత ధ్యానము వలన మనకు సర్వసాధారణమైనవిగా మారిపోవును. చైతన్యస్థితులను మనము పూర్తిగా అర్థము చేసుకొని వర్గీకరించినామని కాకుండా ఈ స్థితులు చైతన్యముయొక్క అంత:చైతన్యము మరియు ఎరుకలేని స్థితులలో ఎల్లప్పుడూ మనతో ఉన్నాయని అవి మనకు యెల్లప్పుడూ తెలుసున్నవే అని గుర్తించెదము. ఈ విధమైన వర్గీకరణ నిర్మలీకరణ విధానములో ఎరుకలేని చైతన్యమును ఎరుకలోనికి తెచ్చుటకు సహాయపడును.

11. ఈ చైతన్య స్థితులు మనలోని కోశములకు సంబంధించినవని మనకు తెలిసినప్పటికి మనము వర్గీకరించినప్పుడు వాస్తవములతో కూడిన మరియు శాస్త్రీయమైన పద్ధతి మనకు అవసరము. ఇతరమైన శాస్త్రీయ

పద్ధతులలో శాస్త్రజ్ఞులు మరియు అతను శోధించవలసిన విషయము వేరుగా నుండును. కానీ చైతన్య స్థితుల అధ్యయనములో ఆ రెండూ ఒకటే అయియుండును. ఆధ్యాత్మిక రంగములో సాధకుడే శాస్త్రజ్ఞుడు. అతని శరీరములు (స్థూల, సూక్ష్మ, కారణ) ప్రయోగశాల. అంతరంగము మరియు క్లిష్టమైన మానసిక సామర్థ్యముల కలయిక వలన ఆధ్యాత్మికతకు సంబంధించిన చైతన్యము గురించి తెలుసుకొనుట ఎల్లప్పుడు స్వీయ జ్ఞానమే. మన చైతన్య అన్వేషణలో వాటి స్థితులను సూచించుటకు తగిన పదములు దొరుకుట కష్టము. ఎందువలననగా మనము నివశించు ప్రపంచములో పదముల ప్రాముఖ్యత ఎక్కువగా కలదు. "భాషా పరిజ్ఞానము గతి తప్పినదని అందువలన ఉన్నతమైన ఆధ్యాత్మిక జ్ఞానమును వ్యక్తపరచుటకు కొత్తరకమైన పదజాలము అవసరము" అని డా. వరదాచారి గారు అంటుండెడివారు. (Ref.Vol.1 page 163, Complete works of Dr.KCV)

12. మానవ శాస్త్రములోని ప్రయోగము ఆధారము చేసుకొని ఒక గిరిజన తెగలో చదరము అనేపదము లేదు. దీనినిబట్టి ప్రకృతిలో చదరము ముఖ్యమైన ఆకారము కాదని తెలుసుకొనవచ్చును. ఇక్కడ ఆసక్తికరమైన విషయమేమనగా చదరపు ఆకారములోని కిటికీ యొక్క

వీడియోని వారికి చూపించినప్పుడు వారు దాని అవగతము చేసుకొనలేక పోయిరి. కదులుతున్న సరళారేఖలుగా మాత్రమే గుర్తించినారు. చదరము అను భావన లేకపోవుటవలన వారు దాని ఆకృతిని గ్రహించలేకపోయిరి. ఏదానికైనా ఒక పేరు లేదా పదము యివ్వకపోతే మనము దానిని నిక్కచ్చిగా వ్యక్తీకరించలేమనునది సర్వసాధారణమైన విషయము. నామ రూపములు కలిసివుండుటకు యిదియే కారణము. ఏ జీవిలోనైనా యిదే ప్రాథమికమైన బంధము అనునది వాస్తవము. అదేవిధముగా సూక్ష్మ శరీరములు లేదా నిర్ధిష్టమైన చైతన్యమును గుర్తించుటకు ఒక పదములేనిదే సాధ్యము కాదు. ఆ సంబంధిత అనుభవమును కోల్పోవు అవకాశము కలదు. ఆ అంశము తమ అవగాహనా పరిధిలో వున్నను దానిని గుర్తించరు. మరోవైపు ప్రాణాహుతి సహిత ధ్యాన సాధకుల నివేదికలను మనము పరిశీలించినప్పుడు ఒక చైతన్యస్థితికి సంబధించిన పదమును తెలుసుకొనిన వెంటనే దానిని గుర్తించుటలో ఏవిధమైన ఆటంకమునకు గురికారని మనము గమనించవచ్చును.

13. ఆ విధముగా చైతన్యస్థితులను ఆధ్యయనము చేయుటకు తగిన పదములయొక్క ప్రాముఖ్యతను మనము గ్రహించవచ్చును.

ఇంపీరియన్స్ తయారుచేసిన "పరమపదసోపాన పటము (Game of Life)" చైతన్యము యొక్క స్థితులను తెలియజేయును. దీనివలన అనేకమంది సాధకులు చైతన్యము యొక్క స్థాయిలను నిమ్నస్థితులనుండి ఊర్ధ్వస్థితులవరకు మరియు వాటిపరిధులను చాలా లోతుగా అవగాహన చేసుకొనిరి. చైతన్యము యొక్క వివిధ స్థాయిలు మరియు స్థితులను గ్రహించుటకు తమకు సూక్ష్మ గ్రాహ్యత లేదని చాలామంది భావించెదరు. అనుభవములను విశదీకరించుటకు మన ఆధునిక భాషలో భాగముకాని అనేక భావనలు, ఉద్దేశ్యములు అవసరమగును. ప్రస్తుతము ఆంగ్లభాషలో లేని పదములను పరిచయము చేయు అవసరము గలదని దీని అర్థము. ప్రతి శాస్త్రమునకు దాని పడికట్టు భాష అనగా దానికి మాత్రమే అర్థమయ్యే పదాలతో కూడిన భాష కలదు. ఆధ్యాత్మికతలో కూడా అటువంటిది కావలెను.

14. పదములకు శక్తి కలదని స్పష్టముగా అర్థము చేసుకొనుట చాలా అవసరము. పదములు లేనిచో చైతన్యస్థితులను గుర్తించలేము. పదములు అస్పష్టమైనచో మన అనుభవము కూడా అటులనే యుండును. మన అనుభూతులు, ఆలోచనలు మరియు చైతన్యస్థితులను తెలుసుకొనుటకు పదజాలము శక్తినిచ్చును.

చైతన్యము యొక్క అంతర్గత స్థితుల దర్శనమునకు పదములు సహకరించును. చైతన్యముయొక్క అనుభూతులను వ్యక్తపరచుటకు సాధారణముగా సాధకులందరు బిడియము లేదా అనిశ్చితవైఖరి కలిగియుందురు. దానిని విశదీకరించుటకు ప్రయత్నించినప్పుడు అది నిజముగా జరిగినదా లేదా వారు కలగన్నారా అనునది వారు నిర్ధారించుకొనలేరు. అనుభవములు వాస్తవ ప్రపంచములోని భాగముగా వారు భావించరు. శ్రద్ధగల సాధకులు గురువుగారి మరియు శ్రీ రామచంద్ర చైతన్యముయొక్క పుస్తకములను చదువుటవలన చైతన్యమును వ్యక్తపరచు భాషకు అలవాటుపడెదరు. ఈ సాధనలో క్రమపద్ధతిలో సాధన చేసిన సాధకులకు అజప, అనాహత, అక్షి, కస్బి, పిండదేశము, బ్రహ్మాండ చైతన్యము, ప్రపన్న స్థితి మొదలైన పదములను ఉపయోగించుట సులభమగును.

15. ఈపదములను ఉపయోగించినప్పుడు స్థితిని తెలుసుకొను అవకాశము కలుగును. అవి మన ప్రపంచమును విస్తరించు అవకాశమునిచ్చి, జీవియొక్క కొత్త విధివిధానాలను అందించి, మనము ఎన్నుకొనిన లక్ష్యమునకు అనుకూలముగా మన జీవన విధానమును మలచుకొను అవకాశమును కలిగించును. కానీ స్పష్టతనిచ్చు పదములు

ఉన్నటులే మనలను అయోమయములో పడవేసేవికూడా వుండును. విస్తృతమైన పరిధులను ఆవరించిన అనుభవములను వ్యక్తపరచు పదములు ఉదాహరణకు, ఒకదాని ప్రక్కన ఒకటి ఉండే వివేక, వైరాగ్యములకు సంబంధించిన 1a, 1b గ్రంధులు, వాటి రెండింటిని తెలియజేయుటకు 1వ గ్రంధియని మనము సంభోధించిన, ప్రతిదానియొక్క విశేషమైన గుణములను తెలుసుకొనుటకు యిది ఉపయోగ పడదు. అటులనే ఏకముచేయు లేదా విభజించు పదములు కలవు. పిండదేశము మరియు బ్రహ్మాండాము అనునవి విభజించు పదములు. బ్రహ్మాండము మరియు పరబ్రహ్మాండము అనునవి ఏకము చేయు పదములు. మన హిందూమత పుస్తకములలో కూడా ఈ పదములను ఉపయోగించిరి కానీ అక్కడ వారి అర్థము పూర్తి వేరుగా నుండును. సాధకులు మతసంబంధమైన పదములతో పొరబడరాదు. మన భారత యోగ విధానములో ఈ పదముల వాడకము మనకు కనబడదు.

16. సుదూరములో ఆధ్యాత్మిక సమూహములు వాటికే పరిమితమైన పదజాలములో బంధింపబడు పరిస్థితి పరిణమించు అవకాశములను మనము పరిగణించవలెను. మానవులను కలిపివుంచునది,

విభజించునది కాదు, ఏమైనా వుంది అంటే అది ఆధ్యాత్మికతయే. మనము అందరితోనూ ఏకీభవించవలెనని దీని అర్థము కాదు. వివిధమైన పద్ధతులు వివిధమైన ఉద్దేశ్యములతో వున్నవి. అందువలన ఒకేవిధమైన పదజాలము ఉపయోగించుట కష్టము. అయినప్పటికీ అందరూ ఏకీభవించిన విషయములలో ఒకేవిధమైన పదజాలము వాడుకొను ఒప్పందము చేసుకొను అవకాశము కలదు. ఈ విధానమును శ్రద్ధగా సాధన చేయు సాధకులు వారి భావములను ఇంపీరియన్స్ తో పంచుకొని మరియు ఈ విషయములో పరిశీలన చేయు వారిని శ్రీరామచంద్రచైతన్య ప్రవంతి నడిపించవలసినదిగా సూచిస్తున్నాను. ఈ విధమైన ఆధ్యాత్మిక కార్యమును నిర్వహించు ధైర్యము మరియు విశ్వాసమును గురుదేవులు ప్రసాదించుగాక.

(Translation from Bodhayanti parasparam Volume 10, Page 40, Exploring Consciousness)

**Grihastha ashram (family life) is not a bar in gaining the real aim of life. I think this is the best *ashram* in which higher approach is easily possible. I am a *grihastha,* and my Master was also one. I assure you that a perfect saint may be found in this *ashram* alone. We perform our duties, and remember Him as Ultimate Reality.**

**Pujya Babuji Maharaj**

# INSTITUTE OF SRI RAMCHANDRA CONSCIOUSNESS
## HYDERABAD, TELENGANA

## TRAINING PROGRAMME

Institute of Sri Ramchandra Consciousness, Hyderabad is conducting free Training Programme for those who are interested in Pranahuti Aided Meditation for consecutive two days on Second Saturday and Second Sunday of every month. The training programme will be conducted at “IMPERIENCE” training centre. Those who are interested may contact over telephone or log onto our website www.sriramchandra**.in** for registrations.

**IMPERENCE**

**Centre for research and Training in**
**Pranahuti Aided Meditation**

5th Floor, Laxmi Paza, Entrenchment Road,
East Marredpally, Secunderabad – 500 026
Contact no. 914035728526

Realisation has now, today, become very easy because of the presence of the Divine Personality. The thought of people generally does not go beyond the point of liberation, which they take to be the final limit of human approach. But that is a wrong idea. As a matter of fact, liberation is one of the lowest attainments on the divine path, hence it is just like a toy for a child to play with. Beyond that there is yet a lot to be achieved. The infinite ocean lies still ahead, which is but a limitless expanse. Have your eyes fixed upon That and That alone; and go on and on to trace It out.

**- Pujya Sri Ramchandraji Maharaj**